
పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', **"బ్రాహ్మణ కుల"** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (21 నవంబర్ 2026 శనివారం) రేపు (22 నవంబర్ 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
80081 24449
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

శ్రీవారిని దర్శించుకున్న మాజీ సీజేఐ

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ శుక్రవారం దర్శించుకున్నారు. తెల్లవారుజామున అభిషేకసేవ సమయంలో శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.



జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ తదితరులు



ఆలయం ఎదుట రాష్ట్ర మంత్రి నారాయణ, సింగపూర్ మంత్రి షణ్ముగం తదితరులు

తిరుమల: శ్రీవారిని రాష్ట్ర పుర పాలకశాఖ మంత్రి నారాయణ, సింగపూర్ మంత్రి షణ్ముగం శుక్రవారం దర్శించుకున్నారు. తెల్లవారుజామున శ్రీవారి అభిషేకసేవలో, ఉదయం వీఐపీ బ్రేక్‌లో మంత్రులు శ్రీవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.

నేడు శ్రీవారి ఆలయంలో కైశిక ద్వాదశి ఆస్థానం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని తితిదే శనివారం నిర్వహించనుంది. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి, భూదేవి సమేతంగా ఈ ఒక్కరోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధుల్లో ఊరేగిస్తారు. స్థితికారుడైన శ్రీమహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు. శ్రీ మహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢనిద్రలోకి వెళ్లారు. కైశికద్వాదశినాడు ఆయనకు మేల్కొలుపు చేయడం రివాజు. అదేవిధంగా పురాణాల ప్రకారం శ్రీ వరాహస్వామి కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు.

ఆర్జిత సేవలకు విశేష స్పందన

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి ఆర్జిత సేవల కోటాను ఈనెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారికి టికెట్లు కేటాయించారు. ఫిబ్రవరిలో ఈ-డిప్ రిజిస్ట్రేషన్ కోసం 120 తోమాలసేవ టికెట్లకు 8,00,013 మంది నమోదు చేసుకున్నారు. 120 అర్చన టికెట్లకు 7,90,332 మంది, 240 అష్టదళ పాదపద్మారాధన టికెట్లకు 7,59,377 మంది, 7,264 సుప్రభాతసేవ టికెట్లకు 8,75,506 మంది నమోదు చేసుకున్నారు. మొత్తం 32,25,228 మంది డిప్‌లో నమోదు చేసుకోగా 7,744 మంది డిప్‌లో ఆర్జిత సేవా టికెట్లను పొందారు. ఈనెల 22వ తేదీ సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.

దక్షిణ కైలాసం.. పాలనాదక్షత అవశ్యం

✦ సమస్యలపై గళంవిప్పిన వక్తలు
✦ 'ఈటీవీ-ఈనాడు' నేతృత్వంలో చర్చా వేదిక

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పురపాలిక సాధారణ ఎన్నికల నేపథ్యంలో 'పెండింగ్ సమస్యలు-అభివృద్ధి' అనే అంశంపై శ్రీకాళహస్తిలో 'ఈనాడు-ఈటీవీ' నేతృత్వంలో శుక్రవారం జరిగిన చర్చా వేదికలో పలువురు వక్తలు పాల్గొన్నారు. పట్టణాభివృద్ధి, సమస్యలు, పాలకులు, అధికారులు చేపట్టాల్సిన పనులపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. అవి వారి మాటల్లోనే..

సువర్ణముఖి ప్రక్షాళనయ్యేనా..!



1958లో మున్సిపాలిటీగా మారింది. అప్పటి నుంచి దశల వారీగా వార్డుల సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం ప్రథమ శ్రేణి పుర పాలికగా మారింది. నానాటికీ విస్తరిస్తున్నా ఇక్కడ అభివృద్ధి మాత్రం జరగడం లేదు. పురాణ ప్రాశస్త్యం కల్గిన సువర్ణముఖి అధ్వానంగా మారింది. నది ప్రక్షాళన ఏళ్లుగా కాగితాలకే పరిమితమైంది. శ్రీకాళహస్తీశ్వరాలయం, పురపాలిక చొరవ తీసుకోవాలి.
- పోలస్వామి స్వర్ణమూర్తి, విశ్రాంత హెచ్ఎం, సంధాన కర్త

మాదకద్రవ్యాలకు అడ్డుకట్టేదీ..?



పాఠశాలలకు సమీపంలోనే మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నాయి. భావి పౌరులుగా ఉన్నత స్థాయికి వెళ్లాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారడం చూస్తుంటే తీవ్ర ఆవేదన కలుగుతోంది. ఆకస్మిక తనిఖీలతో అడ్డుకట్ట వేయాలి. అసలు పట్టణంలోకి రాకుండా చర్యలు చేపట్టాలి. ప్రజలు సైతం బాధ్యతగా తీసుకుంటే సమస్యను పరిష్కరించవచ్చు. **- కె.భానుప్రకాష్, ఉపాధ్యాయుడు, ఆర్‌పీజీఎస్ జడ్పీహెచ్ఎస్**

నదిపై బ్యారేజీ నిర్మించాలి



సువర్ణముఖి నదిలో బ్యారేజీ నిర్మాణం ఎంతో అవశ్యం. వర్షాల సమయంలో వచ్చిన నీరంతా దిగువకు వెళ్లిపోతోంది. నీటి నిల్వలను ఒడిసిపట్టినట్లయితే భూగర్భజలాలు సమృద్ధిగా పెరుగుతాయి. నది ఎంతో సుందరంగా కన్పిస్తుంది. బ్యారేజీకి కేంద్రం రూ.60 కోట్లు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినా పనులు సాగడం లేదు. పాలకులు అటువైపు దృష్టి సారించాలి. **- పయని, ఏపీఎన్జీవో తాలుకా మాజీ అధ్యక్షులు**

శ్మశానవాటికలోనూ దోపిడీ



హిందూ శ్మశానవాటికలో దోపిడీ ఎక్కువైంది. పురపాలిక తరపున ముక్తిధామం ఏర్పాటు చేసినప్పటికీ అక్కడ రుసుముల వివరాలు లేవు. శ్మశానవాటికకు తీసుకెళ్లాక డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నారు. ఈ అంశంపై పాలకులు, అధికారులు దృష్టి సారించి నిర్దిష్ట రుసుములు వసూలు చేసేలా చర్యలు చేపట్టాలి. **- రాజారెడ్డి, వ్యాపారి**

వర్షమొస్తే జలమయమే



చిన్నపాటి వర్షానికి వీధులన్నీ జలమయమైపోతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక అవస్థలు తప్పడం లేదు. కాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారుదలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆర్టీసీ బస్టాండు కూడలి ప్రాంతం గుంతలమయంగా మారింది.
- సుబ్రహ్మణ్యంరెడ్డి, విశ్రాంత ఉద్యోగి

మైదానం.. వ్యర్థాలమయం



ఆర్‌పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల పూరాతనమైంది. సమీప 30 గ్రామాల విద్యార్థులే ఇక్కడ చదువుకుంటారు. క్రీడా మైదానంలో తాగి పడేసిన మద్యం సీసాలు, గుట్కాలు, వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. ప్రహరీ లేకపోవడంతో వీటిని కట్టడి చేయలేకపోతున్నాం. విద్యార్థులపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం.
- రమేష్, గణిత ఉపాధ్యాయుడు, ఆర్‌పీబీఎస్ జడ్పీహెచ్ఎస్

దుర్గంధంగా పవిత్ర పుష్కరిణి



పట్టణంలోని నారద పుష్కరిణి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శివయ్య, ఆడికృత్తిక ఉత్సవాల్లో సుబ్రహ్మణ్యస్వామికి తెప్పోత్సవాలు జరుపుతారు. అయితే ఆడికృత్తిక సందర్భంగా భక్తులు సమర్పించిన తలనీలాలు పుష్కరిణిలో పేరుకుపోతున్నాయి. ఉత్సవాల్లో కుళాయిలు ఏర్పాటు చేసినప్పటికీ స్నానం చేసిన నీరు అందులోకి చేరి దుర్గంధంగా మారింది. వృద్ధులు, విశ్రాంత ఉద్యోగులు సాయంత్రం ఇక్కడ కలుస్తుంటారు. ఆహ్లాదకరంగా మార్చాలి.
- జయ షణ్ముగం, విశ్రాంత ఉద్యోగి

మత్తు విక్రయాలపై నిఘా అవసరం



మాదక ద్రవ్యాల విక్రయాలకు పూర్తిగా అడ్డుకట్ట పడాలి. దుకాణాల్లో వీటి అమ్మకాలు ఉండకూడదు. విద్యార్థులకు విక్రయించే దుకాణదారులపై నిఘా పెట్టాలి. వాటికి బానిస కావడంతో తలెత్తే అనర్థాలపై అవగాహన కల్పించాలి. **- మహ్మద్ రఫీ, విద్యార్థి**

శివారు.. ఎన్నాళ్లో బేజారు



బృందమ్మకాలనీలో నివాసముంటున్నాం. ఎన్నికల సమయంలో తమ కాలనీలకు వచ్చే నేతలు మళ్లీ మా బాగోగులు పట్టించుకోవడం లేదు. రోడ్లు లేవు, కాల్వలు ఉండవు. ఇబ్బందులతో అవస్థలు పడుతున్నాం. సమస్యలపై ఏకరవు పెడుతున్నా పట్టించుకునే అధికారులు లేరు. **- వెంకటేష్, బృందమ్మ కాలనీ**

ప్రజా మరుగుదొడ్లు ఎక్కడా..?



శ్రీకాళహస్తి భక్తజన క్షేత్రంగా దినదినాభివృద్ధి చెందుతోంది. దూర ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా వస్తున్నారు. అయితే వారికి అందుబాటులో ప్రజా మరుగుదొడ్లు ఉండటం లేదు. ముక్కంటి ఆలయం వద్దకు వెళ్తే తప్ప.. మధ్యలో ఎక్కడ ఇలాంటి వసతులు లేవు. ఆటో చోదకుల మితిమీరిన వేగంతో తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.
- విజయనగరం జయరాం, యువత

ఎన్నాళ్లో ట్రాఫిక్ చిక్కులు..



పట్టణంలో ప్రధాన సమస్య ట్రాఫికే. రోడ్లమీదకు వస్తే ఎప్పుడు కళాశాలకు చేరుతామో, కళాశాల నుంచి ఇంటికి ఎప్పుడు వెళ్తామో తెలియని దుస్థితి. ఎందుకంటే అడుగడుగునా ఆంక్షలు, ఇక్కట్లు. జయరామారావు వీధి, పెళ్లి మండపం, బేరివారి మండపం, ఎన్టీఆర్ కూడలిలో నిత్యం ఇబ్బందులు పడాల్సిందే. సాధారణ రోజుల్లోనే ఇబ్బంది ఉంటే పర్వదినాల్లో ఇక చెప్పాల్సిన పని లేదు. దక్షిణ కైలాస్‌నగర్‌లో అన్నీ సమస్యలే. పన్నులు కట్టించుకుంటారు.. అభివృద్ధిని పట్టించుకునే వారే లేరు. **- నరసింహారావు, సీనియర్ అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల**

పేదల కష్టాలు పట్టించుకునే వారేరీ



తుపానునగర్, భరద్వాజ గిరిజన కాలనీలో నివాసాలు ఉంటున్నాం. రోడ్లు సక్రమంగా లేవు. మురుగు కాల్వలు లేకపోవడంతో వర్షాకాలంలో కొండల నుంచి నీటితో వీధులన్నీ జలమయం అవుతున్నాయి. కాలనీలకు వెళ్లే మార్గంతో పాటు భరద్వాజతీర్థం పరిసర ప్రాంతాల్లో మద్యం సీసాలు కనిపిస్తున్నాయి. వాటిని ఆకతాయిలు పగలగొడుతున్నారు. **- చిన్నబ్బ, తుపానునగర్**

రణగొణ ధ్వనులతో ప్రశాంతతకు భంగం



ప్రశాంతత కోసం నారద పుష్కరిణికి వెళ్తుంటాం. అక్కడికి సమీపంలో పాఠశాల ఉంది. అయితే రోడ్డుపై వ్యాపారాలు చేసుకునే దుకాణదారులు మైకులతో శబ్ద కాలుష్యంతో చేస్తుండటంతో ప్రశాంతతకు భంగం కలుగుతోంది. అలాగే పాఠశాల విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు.
- దుర్గాప్రసాద్, విశ్రాంత అగ్నిమాపక అధికారి

భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కలేనా..



అభివృద్ధి చెందుతున్న పట్టణంలో మురుగు పారుదల వ్యవస్థ అధ్వానం. ఏళ్ల క్రితం నిర్మించిన కాలువలు పూడికతో నిండిపోయాయి. వీటి అభివృద్ధి కంటే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువస్తే మంచి ఫలితాలు వస్తాయి. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు చేపట్టాలి.
- చెంచురెడ్డి, విశ్రాంత గ్రంథాలయాధికారి


పాఠశాలల వద్ద ఆకతాయిల ఆట కట్టించాలి



పాఠశాలలు, కళాశాలల వద్ద ఆకతాయిలు ఎక్కువయ్యారు. విద్యార్థినులకు వేధింపులు అధికమయ్యాయి. బాలికలు, మహిళల భద్రతకున్న చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలి. కొన్నాళ్ల పాటు పాఠశాలలు, కళాశాలల వద్ద బందోబస్తు కల్పించాలి. ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలి. **- రిహానా, విద్యార్థిని**

భోగ శ్రీనివాసమూర్తి విశేషాలతో ప్రాచీన శాసనం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వరస్వామి మొదటి ప్రాకారం ఉత్తరగోడపై ఏడో శతాబ్దానికి చెందినవిగా భావిస్తున్న రెండు అత్యంత ప్రాచీన తమిళ శాసనాల ద్వారా భోగశ్రీనివాసమూర్తి విశేషాలను పురావస్తుశాఖ గుర్తించింది. శ్రీవారి ఆలయ ప్రాకారాలపై పురాతన శాసనాలను ఏఎస్ఐ అధికారులు సేకరిస్తున్న విషయం తెలిసిందే. ఈ తమిళ శాసనాలను పార్థివేంద్రవర్మన్‌రాజు వేయించినట్లు గుర్తించారు. సామంతుడైన శక్తివిటంకన్ భార్య, పల్లవరాణి సామవై, మూలవిరాట్టు శ్రీవారి మూలమూర్తికి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయంలో భోగశ్రీనివాసమూర్తి వెండి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన విషయాన్ని శాసనంలో లిఖించారు. మూలవిరాట్టు శ్రీవేంకటేశ్వరస్వామి ప్రతిరూపమైన భోగశ్రీనివాసమూర్తి వెండి విగ్రహానికి నైవేద్యాలు, అభిషేకాలు, ఆభరణాలు సమర్పించడానికి, ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించడానికి పన్నురహిత భూమిని, ఇతర ఏర్పాట్లను అప్పటి పాలకులు దానంగా ఇచ్చిన వివరాలను అందులో పొందుపరిచారు.



మొదటి ప్రాకారం ఉత్తరగోడపై ఉన్న తమిళ శాసనం → శ్రీవారి ఆలయంలోని భోగ శ్రీనివాసమూర్తి విగ్రహం

ఉమ్మడి పీహెచ్‌డీకి దరఖాస్తుల ఆహ్వానం

ఏర్పేడు, న్యూస్‌టుడే: తిరుపతి ఐఐటీ, కెనడా డల్హౌసీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి పీహెచ్‌డీ (జేడీపీ) కోర్సులో చేరేందుకు ఐఐటీ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ మేరకు ఐఐటీ ప్రవేశాల విభాగం శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. రెండుసంస్థల అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులు అంతర్జాతీయ పరిశోధన విద్యనభ్యసించేందుకు ఈ కోర్సు దోహదపడుతుంది. ఇందులో పలు అంశాలున్నాయి. కంప్యూటర్ విజన్‌తో స్కేలబుల్ రియల్-టైమ్‌ప్రెసిషన్ స్రేయింగ్, సీవోనిల్వ్ కాలుష్య కారకాల తొలగింపు కోసం హైరోలైజ్డ్ అగ్రోఫారెస్ట్రీ అవశేషాల నుంచి అధిక పనితీరు గల యాక్టివేటెడ్ కార్బన్, సౌరశక్తితో నడిచే పీఎఫ్ఏఎస్ విచ్ఛినం, హరిత హైడ్రోజన్ ఉత్పత్తికి భారీ లోహ రహిత క్యాంటం డాట్ హెటెరోస్ట్రక్చర్ల ఇంటర్‌ఫేస్ ఆప్టిమైజేషన్, పంట ఒత్తిడిని ముందుగానే గుర్తించడం, వాతావరణ మార్పులు తట్టుకునే వ్యవసాయం వంటి అంశాలపై పరిశోధనలు చేయవచ్చు. ఆసక్తి కలిగిన విద్యార్థులు డిసెంబర్ 4 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఐఐటీ అధికారులు ప్రకటనలో వివరించారు.

ముక్కంటి సేవలో నందమూరి రామకృష్ణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ వాయులింగేశ్వరుడిని దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఆయనకు శుక్రవారం ఎంజీఎం అధినేత మల్లికార్జుననాయుడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్యనాయుడు సంయుక్తంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయం తరపున తీర్థ ప్రసాదాలు అందజేశారు.



నందమూరి రామకృష్ణకు దర్శన ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఆలయ అధికారులు, నాయకులు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఈవో శివకుమార్, శ్వేత డైరెక్టర్ వేమా వెంకటరత్నం

పుస్తక పఠనంతో మానసిక వికాసం

తిరుపతి (విద్య, తితిదే): పుస్తక పఠనం మానసిక వికాసానికి దోహదపడటంతో పాటు జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుందని తితిదే డీఈవో డా.ఏవీఎన్ శివకుమార్ పేర్కొన్నారు. నిరంతర పఠనంతో మెదడు చురుగ్గా పనిచేస్తుందని, కొత్త విషయాలు తెలుసుకోవడంతో ఆలోచనా శక్తి పెరుగుతుందన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు శుక్రవారం స్థానిక శ్వేత భవనంలో ఘనంగా నిర్వహించారు. శ్వేత డైరెక్టర్ వేమా వెంకటరత్నం మాట్లాడారు. అనంతరం 'గ్రంథాలయం- జీవితానికి మార్గదర్శకం' అంశంపై నిర్వహించిన వ్యాసరచన, సనాతన ధర్మంపై క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. తితిదే లైబ్రరీ ఇన్‌ఛార్జి డా.బాలాజీ దీక్షితులు, ఎస్వీయూ అసిస్టెంట్ ప్రొ.డా.టి.రాజశేఖర్, శ్వేత ఏఈవో అరుణదేవి, సూపరింటెండెంట్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

విద్య, క్రీడలు రెండు నేత్రాలు

ఏర్పేడు, న్యూస్‌టుడే: విద్య, క్రీడలు రెండునేత్రాలతో సమానమని ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గురవారెడ్డి తెలిపారు. ఏర్పేడు జడ్పీఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్‌జీఎఫ్ అండర్-14 నెట్ బాల్ జిల్లాస్థాయి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా యంగ్ ఎంప్లాయీస్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గురవారెడ్డి క్రీడలతో కలిగే ఉపయోగాలను వివరించారు. అనంతరం వివిధ పాఠశాల నుంచి 180మంది క్రీడాకారుల్లో బాలుర, బాలిక విభాగాల్లో కలిపి 28 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

స్వయం ఉపాధి శిక్షణలో మహిళలకు అవకాశం

చంద్రగిరి, న్యూస్‌టుడే: స్థానిక యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో నిరుద్యోగ మహిళలకు 'జూనియర్ బ్యూటీ ప్రొక్షేషనర్'పై నవంబరు 27 శుక్రవారం నుంచి 35 రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని సంస్థ డైరెక్టర్ బాలకోటి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పదో తరగతి చదివిన 19-50 సంవత్సరాల మధ్య ఉన్న మహిళలు అర్హులన్నారు. వివరాలకు 79817 74622, 79896 80587, 96764 50037లో సంప్రదించాలని కోరారు.

'పవన్ చెప్పినా ఎమ్మెల్యే వినడం లేదు'

రేణిగుంట, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చెప్పినా.. స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వినడం లేదని జనసేన బహిష్కృత నాయకురాలు వినుత ఆరోపించారు. ఈ మేరకు ఓ వీడియోను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేయగా వైరల్‌గా మారింది. డిప్యూటీ సీఎం నిర్ణయంతో రేణిగుంట పంచాయతీ సర్పంచిగా తన తల్లి నగరం జయలలిత పోటీ చేస్తున్నారని అందులో వివరించారు. ఈ విషయం తెలిసినా స్థానిక తెదేపా ఎమ్మెల్యే తమకు సహకరించకుండా తమకు పోటీగా తెదేపా నుంచి అభ్యర్థిని పోటీలో నిలిపారని వీడియోలో ఆరోపించారు. పవన్ కల్యాణ్ నిర్ణయాన్ని గౌరవించి జయలలితకు సహకరించాలని మంత్రి నారా లోకేశ్‌ను ఆమె వీడియోలో కోరారు. కూటమి గెలుపు కోసం తాను ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేశానని అందులో గుర్తు చేశారు. కనీసం సర్పంచి పదవైన తమకు కూటమి పొత్తు ధర్మంలో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జోనల్ స్టాండర్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. శేఖర్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 99899 33474
ఆస్తి తనిఖీ కొరకు : 90040 84875

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీతలు: మెస్సర్స్ సుగుణ ఫుడ్ (ప్రొడక్ట్స్), పెన్నెపల్లి గ్రామం, సర్వే నెం.2 మరియు 3, శ్రీవారి పేపర్ మిల్ దగ్గర, పెళ్లకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524129. శ్రీ ఉన్నం మురళీ ప్రసాద్ (మేనేజింగ్ పార్ట్‌నర్), డి.నెం.1-575, హనుమంతరావు నగర్, గూడూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524129. శ్రీమతి ఉన్నం సుగుణ (పార్ట్‌నర్), డి.నెం.1-575, హనుమంతరావు నగర్, గూడూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524129. శ్రీ వి.మాలకొండయ్య (హామీదారు), డి.నెం.3-5-117, రాజగోపాలపురం, నాయుడుపేట, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524129 వారు డిమాండ్ నోటీసు తేది.21-01-2014 ప్రకారం తేది.31-12-2013 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.2,69,37,395/- (అక్షరాల రెండు కోట్ల అరవై తొమ్మిది లక్షల ముప్పై ఏడు వేల మూడు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.01.01.2014 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది: 09-12-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించబడినది.

షెడ్యూలు ఆస్తి వివరములు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పెళ్లకూరు మండలం, పెన్నెపల్లి గ్రామం మరియు పంచాయితీ, పట్టా నెం.05, సర్వే నెం.2పి, 3పి వద్ద ఎ.2.00 సెంట్లు (సర్వే నెం.2పి లోని 1 ఎకరా 1 సెంట్లు మరియు 3పి లోని 0.99 సెంట్లు) విస్తీర్ణం గల ఫ్యాక్టరీ భూమి & భవనం యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.3301/2010, తేది.27.09.2010 ప్రకారం ఉన్నం సుగుణ, భర్త : ఉన్నం మురళీ ప్రసాద్ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : ఆస్తి యజమాని భూమి, దక్షిణం : మాచవరం గణేష్ గారి భూమి, పడమర : మాచవరం కృష్ణవేణమ్మ గారి భూమి, ఉత్తరం : కాలువ మరియు పోరంబోకు భూమి మరియు పెరుమాళ్ల నాయుడు మరియు గాలి మాధవ నాయుడు గార్ల భూమి కొంతమేర మరియు బాట.

రిజర్వు ధర : రూ.2,43,00,000/- ధరావత్తు : రూ.24,30,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఇ-వేలం తేదీ : 09-12-2026, సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 నిమిల అపరిమిత పొడిగింపు కలదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది:21-11-2026 నుండి 08-12-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పా